నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 10 జూన్ 2025


## అవగాహనతోనే క్షయ అంతం



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 9(నినాదం న్యూస్):**
క్షయ వ్యాధిపై పూర్తిగా అవగాహన ఉంటే దాని నుంచి రక్షణ పొందవచ్చని జిల్లా క్షయ నివారణ అధికారి సుధాకర్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని సీతారాం పల్లె లో వైద్య శిబిరం నిర్వహించారు. నస్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సురిమిల్ల వేణు పాల్గొన్నారు. జిల్లా క్షయ నివారణాధికారి సుధాకర్ నాయక్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ కై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అలాగే ఎక్స్ రే అవసరం ఉన్నవారిని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి 102 వాహనం ద్వారా తీసుకెళ్లి తీసుకొచ్చారు. ఈ శిబిరంలో డా.వెంకటేష్, జిల్లా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సురేందర్, హెల్త్ సూపర్ వైజర్ అక్తర్ ఉన్నీస బేగం, ల్యాబ్ సూపర్ వైజర్ వేణు, నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సేవలందించారు.

## సిబిల్‌తో సంబంధం లేకుండా రుణాలు ఇవ్వాలి



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 9(నినాదం న్యూస్):**
రాజీవ్ యువ వికాసం అర్హులైన యువతకు, ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన పేదలకు మాత్రమే ఇవ్వాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు రాజీవ్ వికాసం ఇవ్వాలని సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా పాన్ కార్డుని పరిగణలోకి తీసుకోకుండా ఆర్థికంగా ఇబ్బందులు ఉండి నిజమైన అర్హులకు రాజీవ్ వికాసం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిబిల్ స్కోర్ కేవలం ఆర్థికంగా సమర్థులై ఉన్నవారు బ్యాంకులలో డబ్బులు ఉన్న వాళ్లకు మాత్రమే సిబిల్ స్కోర్ ఉండడం జరుగుతుందని తెలిపారు. ఎవరైతే వాళ్ళ ఆర్థిక పరిస్థితి బాలేక బంగారం తక ట్టు పెట్టి అప్పులు తీసుకొని కట్టలేని పరిస్థితిలో ఉన్న వాళ్లకి సిబిల్ స్కోర్ తక్కువగా ఉండటం జరుగుతుందని తెలిపారు. ఇల్లు లేని వారికి నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. కొన్ని ప్రాంతాలలో కేవలం కాంగ్రెస్ నాయకుల కార్యకర్తలకు మాత్రమే లిస్టులో చేర్చడం వాళ్ళకు ఇచ్చే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పురుషోత్తం, పట్టి వెంకట కృష్ణ, దుర్గం అశోక్, ఆకుల అశోక్ వర్ధన్, ఎనగందుల కృష్ణ మూర్తి, జీవీ ఆనంద్ కృష్ణ, పులగం తిరుపతి, సత్రం రమేష్, అమిరిశెట్టి రాజు, బొలిశెట్టి అశ్విన్, కాశెట్టి నాగేశ్వర్ రావు, దీక్షితులు, మంత్రి రామన్న, సంజీవ్ రెడ్డి, ఈర్ల సదానందం, బుద్ధారపు రాజమౌళి, కర్రె చక్రి, ఆకుల నరేందర్, బింగి సత్యనారాయణ, మల్కా రాజేశం, తదూరి మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగుల ఉపకరణాలకోసం దరఖాస్తులు ఆహ్వానం

### -కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 9, (నినాదం న్యూస్):** అర్హులైన దివ్యాంగుల కోసం సహాయ ఉపకరణాలు కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య), 22 టాబ్స్, 2 5జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 6 ట్రై సైకిల్లు, 6 వీల్ చైర్స్, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11 స్మార్ట్ కేన్స్, 11 ఎం. సి. ఆర్. చెప్పల్ మంజూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్ లో ఈ నెల 18వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం. 155326 లో సంప్రదించాలని, అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## దుద్దిళ్ళ సోదరులపై పుట్టమధు అసత్యపు ఆరోపణలు

**మంథని టౌన్ జూన్ 09 (నినాదం న్యూస్) :**
రాజకీయ లబ్ది కోసమే మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, సోదరుడు శ్రీను బాబు పై చేస్తున్న అసత్యపు ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరుకల ప్రవీణ్, సాదుల శ్రీకాంత్ లు ఖండించారు. ఈ సందర్భంగా సోమవారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పుట్టమధు దుద్దిల్ల కుటుంబంపై అర్థరహిత మాటలతో అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని ప్రెస్ మీట్లో వారుతీవ్రంగా ఖండించారు. అదేవిధంగా ఇటివళ జరిగినటువంటి మేడిగడ్డ సంఘటన దురదృ ష్టకరమన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాల్సిన నాయకులు ఇలాంటి సంఘటనలను రాజకీ యంగా వాడుకోవడం బాధాకరం అన్నారు. మేడిగడ్డ సంఘటనను గురించి తెలుసు కున్న దుద్దిల్ల శ్రీధర్ బాబు ఘటనస్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబాలకు మనోధైర్యాన్ని ఇచ్చి బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరం అన్నారు. అదేవిధంగా రెడ్డి చెరువులో మట్టి తీసి డబ్బులు అక్రమంగా వసూలు చేస్తున్నారని అసత్య ఆరోపణలు చేసినవారు మీ దగ్గర ఏదైనా ఆధారాలు ఉంటే రుజువు చేయాలని సవాల్ చేశారు,మా నాయకులపై అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు ఖబార్దర్ అని హెచ్చరించారు.

# విజయవంతంగా ప్రధాని మోదీ, బండి సంజయ్ పాలన ఏడాది పూర్తి

- కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ...
- ప్రధాని నరేంద్ర మోదీ 3.0 పాలనలో దేశ ఖ్యాతి పెరిగింది
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్, జూన్ 9(నినాదం న్యూస్):**
ప్రధాని మోడీ , కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లు పదవి బాధ్యతలు చేపట్టి విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి , కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ 3.0 ప్రభుత్వానికి నేటితో ఏడాది పూర్తయిందని, గత ఏడాది జూన్ 9న మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం చేశారని తెలిపారు. 11 ఏళ్ల ప్రధాని మోదీ పాలన విజయవంతంగా సాగిందన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ , సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే సూత్రంతో మోడీ ప్రభుత్వం అద్భుతాలను చేసిందన్నారు. మోడీ ప్రభుత్వం నిర్ణయాలతో దేశానికి ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, వరల్డ్ లో నాలుగోవ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించిందని తెలిపారు. ప్రధాని మోదీ ఏడాదిపాలనలో ఆపరేషన్ సింధూర్ , వక్ఫ్ సంస్కరణల తో భారతదేశ ఖ్యాతి విశ్వంలోనే మార్మోగిపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మంచి పాలన , పరివర్తనే లక్ష్యంగా ముందు కొనసాగుతుందన్నారు. అలాగే కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని , పార్లమెంటు ముఖచిత్రాన్ని మార్చడానికి నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఆ దిశలో వేలకోట్ల తో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో పలు రకాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నయన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద మండల , గ్రామాలలో అంతర్గత రహదారుల నిర్మాణాల కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. వేలకోట్ల నిధులతో జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. బండి సంజయ్ కుమార్ కృషితో 33 కోట్ల నిధులతో రైల్వే అభివృద్ధి, కరీంనగర్, ఉప్పల్ ఆర్ఓబి పనులు విజయవంతంగా కొనసాగుతున్నా యన్నారు . న్యాయ కళాశాల కు అనుమతులు ఇప్పించారని , ఉమ్మడి జిల్లా పరిధిలో సైనిక్ స్కూల్ , ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కోసం, కరీంనగర్ పట్టణంలోని డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం మంత్రి బండి సంజయ్ కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక పరికరాలు అందించారని తెలిపారు. వేములవాడ, కొండగట్టు పుణ్యక్షేత్రాల డెవలప్మెంట్ కోసం , టూరిజం అభివృద్ధి కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఎనలేని కృషి చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి , ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు , కళ్లెం వాసుదేవ రెడ్డి , రంగు భాస్కరాచారి , పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , పుప్పాల రఘు , జంగాలపల్లి కుమార్, దండు కొమురయ్య , నాంపల్లి శ్రీనివాస్, ఏ న్నం ప్రకాష్, కటకం లోకేష్, బండ రమణారెడ్డి, దుబాల శ్రీనివాస్, వంగల పవన్, కోలగని శ్రీనివాస్, లడ్డు ముందడ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ, లతో పాటు కరీంనగర్ పట్టణ జోన్ ల అధ్యక్షులు, మండల అధ్యక్షులు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల తాకట్టు పెట్టైనా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

### -రాష్ట్ర రెవిన్యూ ,గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**నల్లగొండ ప్రతినిధి జూన్ 9 ( నినాదం న్యూస్)** ఇచ్చిన మాట ప్రకారం తల తాకట్టు పెట్టైనా మొదటి విడత నే కాకుండా, రెండు, మూడు, నాలుగు విడతల్లో ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని రాష్ట్ర రెవిన్యూ ,గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.రానున్న మూడున్నర ఏళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాము.మొదటి విడత న నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందలు చొప్పున 22500 కోట్లు ఇస్తున్నాము ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తున్నాము.రాబోయే వారం, పది రోజుల్లో పైలెట్ గ్రామాలలో గృహప్రవేశాలు చేసుకోబోతున్నాం.400 చదరపు అడుగులు నుండి 600 చదరపు అడుగులలోపు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేలా నిర్ణయించడం జరిగింది .లబ్ధిదారులు ఎంత త్వరగా ఇల్లు పూర్తి చేసుకుంటే అంత త్వరగా బిల్లు ఇస్తాం .గతంలో కూడా తాము అధికారంలో ఉన్నప్పుడే అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చాము. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లతో పేదలకు అందించాలన్నది ప్రభుత్వ నిర్ణయం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూ సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేస్తున్నాము. ఆగస్టు 15 నాటికి భూ భారతి ద్వారా భూములు ఉన్న ఆసాములకు పూర్తి స్వేచ్ఛను కల్పిస్తాం.ఈ నెల 20 నుండి ఆగస్టు 15 నాటికి ఈ సమస్యలను పరిష్కరించనున్నాము.భూభారతి చత్తాన్ని దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో పర్యటించి అన్ని విషయాలను క్రోడీకరించి అద్భుతమైన చట్టాన్ని తయారు చేసాము.ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పుట్టినరోజున ప్రజలకు అంకితఓ తాసిల్దార్, ఆర్డిఓ ,కలెక్టర్ తప్పులు చేస్తే సీసీఎల్ఏ వరకుఅప్పీల్ చేసుకునే అధికారం ఉంది. ధరణిలో ఇలాంటి అవకాశం లేదు. **వచ్చే అసెంబ్లీలో ఎన్నికల్లో భూభారతి చట్టాన్ని రెఫరండంగా పెట్టుకుని వెళ్తాం**రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల కోసం 18 లక్షల దరఖాస్తులు రాగా , దాదాపు 16 లక్షల50 వేల వరకు ఇందిరమ్మఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మిర్యాలగూడ ప్రాంతంలో కృష్ణా నదిపై మిగిలిపోయిన ప్రాజెక్టులతో లిఫులను మొదలు పెట్టి పూర్తి చేస్తామని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ మరమ్మత్తులకు త్వరలోనే ఏడు కోట్ల రూపాయలు మంజూరు చేస్తాం . తెలంగాణకు కృష్ణా జలాలలోతెలంగాణకు న్యాయం జరిగేలా పోరాడి తీరుతాం మా హయాంలోనే ఎస్ఎల్బీసీ టన్నెల్ను పూర్తి చేస్తాం30 టీఎంసీల ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగు నిరందిస్తాంధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునియాదిగాని కాలువ పనులు పూర్తిచేసి తీరుతాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ లో ఇప్పటివరకు పండించని విధంగా రికార్డు స్థాయిలో వరి ధాన్యాన్ని పండించి ఖరీఫ్, రబీలలో 280 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచింది. బియ్యం కింద అర్హులైన ప్రతి ఆరు కిలోల బియ్యం చొప్పున ఇస్తున్నాం. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాము.రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ....ఈ ప్రభుత్వంలో పేదలు బాగుండాలని ప్రతి పేదవాడికి 5 లక్షలతో ఇళ్లు కట్టిస్తున్నాం గత ప్రభుత్వం కావాలనే ఎస్ఎల్బీసీ పూర్తి చేయలేదు. ధర్మారెడ్డి,పిల్లాయిపల్లి అన్ని పూర్తి చేస్తాము జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం రాష్ట్ర శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, తాసిల్దారులు ఇతర అధికారులు, తదితరులు హాజరయ్యారు.

### వేగంగా సాంకేతిక

## మార్పుల కనుగుణంగా జర్నలిజం



**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్ 09 (నినాదం న్యూస్):**
ఆధునిక యుగంలో జర్నలిజం చరిత్రాత్మకమైన మార్పు లు వస్తున్నాయని మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నాంపల్లి లోని మీడియా అకాడమీ భవనంలో మేడ్చల్ మల్కాజగిరి లోని పాత్రికేయులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు కార్యక్రమం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు, సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తలు సేకరణ సులభం అయితది అన్నారు. పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలని, తెలుగు వార్తలను సులువైన భాష లో వ్రాయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిజం గతం వర్తమానం భవిష్యత్తు మీడియా ధోరణులు , ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు. సీనియర్ పాత్రికేయులు మార్కండేయ మాట్లాడుతూ నూతన టెక్నాలజీని వినియోగించుకొని పాఠకులను ఆకర్షించే విధంగా వార్తలను సేకరించాలని ఆయన వివరించారు,సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ నేర వార్తల సేకరణ లో తీసుకోవలసిన జాగ్రత్తలు ,చట్టాలపై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు, అలాగే నేర వార్తలు లలో చేయాల్సినవి, చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ సెక్రటరీ ఎన్. వెంకటేశ్వరరావు, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు సమర్పించి.. ఆవేదన వినిపించే

**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 9 (నినాదం న్యూస్):**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ మండలం ఒతుకులపల్లి గ్రామానికి చెందిన మద్దూరి అఖిల తమకు సొంత ఇంటి స్థలం ఉందని ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం సుభాష్ నగర్, ఇంక్లైన్ బస్తి లకు చెందిన కాలనీవాసులు ప్రభుత్వం తమకు కేటాయించిన భూమిని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని, ఈ విషయంపై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామ ప్రజలు తమ భూములు కె కె ఓపెన్ కాస్ట్ లో పోయాయని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

## ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 09 (నినాదం న్యూస్):**
రాష్ట్రంలో అసంపూర్తి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కేంద్ర పెట్రోలియం, సహజ వనరులు, గ్యాస్ సంయుక్త కార్యదర్శి వినోద్ శేషన్ అన్నారు. సోమవారం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గొర్రెగుట్ట, బోర్లకుంట, కొత్మీర్, దహేగాం, హత్తిని తదితర ప్రాంతాలలో కేంద్ర బృందం పర్యటించి, జగన్నాథ్ పూర్ ప్రాజెక్టు కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర పెట్రోలియం, సహజ వనరులు, గ్యాస్ సంయుక్త కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణలోని అసంపూర్తి ప్రాజెక్టులను పరిశీలించి ఆగిపోవడానికి గల కారణాలు, పూర్తి చేయడానికి చేపట్టవలసిన చర్యలను పరిశీలించి నివేదిక అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని కాలువలను పరిశీలించడం జరిగిందని, ఆయా గ్రామ శివారులలో నిర్మాణమైన ప్రాజెక్టు కాలువలతో పాటు నిర్మాణం కానున్న కాలువల పరిస్థితులను పరిశీలించామని తెలిపారు.



పూర్తిచేసిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రేమోన్ ఎస్ పిళ్ళై, కేంద్ర భూగర్భ జల వనరుల ఇఈ వెంకటేశ్వర్లు, హెచ్. ఈ. కుమారస్వామి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డిఈ భానుమూర్తి, ఈఈ ప్రభాకర్, ఎఈ లు క్రాంతి, సాయి తేజ, తహసిల్దార్ మునావర్ షరీఫ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధనకోసం పోరాడిన యోధునికి దక్కిన గౌరవం



**చెన్నూర్ జూన్ 9 ( నినాదం న్యూస్ ):**
తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు మరియు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులను ఘనంగా సన్మానించిన యూత్ కాంగ్రెస్ చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ సోమవారం ఉదయం చెన్నూరు శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర సారథి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి మంత్రివర్గంలో స్థానం లభించినందున మరియు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ నియోజకవర్గంలోని అనేక సమస్యలను పరిష్కరిస్తూ విజయవంతంగా ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకున్నందున వారిని శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో యూత్ కాంగ్రెస్ చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ ఆధ్వర్యంలో శాలువ, గజమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది.మొహమ్మద్ ఇలియాజుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కుల కోసం పదవులను, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కేసులకు భయపడకుండా తెలంగాణ రాష్ట్ర గళాన్ని పార్లమెంట్ లో వినిపించి తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధునికి ఇచ్చిన సరైన గౌరవమని ఇందుకుగానూ పార్టీ హై కమాండ్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లీడర్ ఆఫ్ అపోజిషన్ రాహుల్ గాంధీ మరియు సీఎం రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొరివి హరికృష్ణ యాదవ్, మీసాల అశోక్, గడ్డం శివసాయి గౌడ్, అభి, కరీంనగర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆమెర్ సోహెల్ చీర్ల శశిందర్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతులు భూభారతిసదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ(రూరల్),జూన్ 9(నినాదం న్యూస్):**
రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం కోదాడ మండలం ద్వారకుంటలో భూభారతి రెవెన్యూ సదస్సును ప్రారంభించి మాట్లాడారు. భూభారతిలో దరఖాస్తు చేసుకున్న రైతులకు అధికారులు రసీదు ఇవ్వాలన్నారు. సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాజిద్ అలీ, ఆర్ఐ జగదీష్, సీనియర్ అసిస్టెంట్ శశిధర్, పాలకి సురేష్ రెవిన్యూ సిబ్బంది రైతులు ఉన్నారు.